## నూతన దంపతులను ఆశీర్వదించిన డాక్టర్ మాదాసి



**టంగుటూరు శిఖరజనసాక్షి:** టంగుటూరు మండలం కాకుటూరిపాలెం గ్రామం వైసీపీ నాయకులు చొప్పర కళ్యాణ్ వెడ్స్ సంకీర్తి నూతన దంపతులను వైసీపీ సెంట్రల్ ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సిఈసి సభ్యులు,దర్శి నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్.మాదాసి వెంకయ్యఆ ఆశీర్వదించారు,ఆయన వెంట మండల వైసీపీ అధ్యక్షులు చింతపల్లి హరిబాబు, వ్యాపారవేత సుదలగుంట వెంకటస్వామి ,టంగుటూరు మండలం ఎస్సీసెల్ అధ్యక్షులు సనగర కోటి,మేడికొండరాములు,కొండపి నియోజకవర్గం మాజీ ఏఎంసి డైరెక్టర్ కొమ్ము సురేంద్ర,విజయ్,రావినూతల మనోహర్, శిఖ అగ్నివేష్,శిఖ రోషన్, పందిటి అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రద్ధాంజలి ఘటించిన వైసీపీ శ్రేణులు



**ఉలవపాడు శిఖరజనసాక్షి:** మండల కేంద్రమైన ఉలవపాడు వైసీపీ మండల సభ్యులైన రాపూరి జాలయ్య తల్లి రాపూరి ఆదెమ్మ మరణించారు. విషయం తెలుసుకొన్న వైసీపీ శ్రేణులు, సోమవారం వారి ఇంటి వద్ద ఆదెమ్మ పార్థివ దేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.వారి ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని ప్రార్ధిస్తూ, శ్రద్ధాంజలి ఘటించి,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నన్నంపోతురాజు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షుడు అమ్మనబ్రోలు బ్రహ్మయ్య,మండల నాయకులు మానం సుబ్బారావు,సన్నెభోయిన సుధాకర్, రాయపాటి శివ,పున్నెపల్లిచంటి,మాలకొండయ్య,శ్రీనివాసులు,భాస్కరరావు, ఆదినారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సంస్కృత పరిశోధనలో రేవతి సుప్రజకు డాక్టరేట్




**ఒంగోల శిఖరజనసాక్షి:** ప్రకాశం జిల్లా ఒంగోలుకు చెందిన మాచాభక్తుని రేవతి సుప్రజ డాక్టరేట్ (పీహెచ్‌డీ) పట్టా సాధించారు. ఆమె తిరుపతిలోని జాతీయ సంస్కృత యూనివర్సిటీ నుంచి ఈ పట్టాను పొందారు.సంస్కృత-ఆంగ్ల అలంకార శాస్త్రాలలోని సౌందర్య తత్వాల తులనాత్మక అధ్యయనం" అనే అంశంపై ఆచార్యరాణి సదాశివమూర్తి పర్యవేక్షణలో ఆమె తన పరిశోధన పూర్తి చేసినట్లు తెలిపారు.సమర్పించిన పరిశోధన గ్రంథాన్ని విశ్వవిద్యాలయం ఆమోదించి డాక్టరేట్ పట్టాను ప్రదానం చేసింది.కాగా ఈ నెల 10వ తేదిన తిరుపతిలోని సంస్కృత యూనివర్సిటీ వారు మహతి ఆడిటోరింలో నిర్వహించిన ఐదవ స్నాతకోత్సవంలో రేవతి సుప్రజ డాక్టరేట్ అందుకున్నారు.రేవతి సుప్రజ స్వస్తలం మార్కాపురం జిల్లాలోని పొదిలి పట్టణం.వివాహం అనంతరం భర్త, ఇద్దరి పిల్లలతో ఒంగోలులో నివాసం ఉంటున్నారు.రేవతి సుప్రజ సాధించిన ఈ విజయంపై కుటుంబ సభ్యులు,బంధువులు,మిత్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## గ్రీవెన్స్ అర్జీలు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు పనిచేయాలి





**గుడ్లూరు శిఖరజనసాక్షి:** గ్రీవెన్స్ అర్జీలు వీలైనంత త్వరగా పరిష్కారమయ్యేలా అధికారులు పనిచేయాలని కందుకూరు శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశించారు.గుడ్లూరులోని ఎంపీడీఓ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. మొత్తం 31 శాఖల అధికారులకు గాను 8 మంది మాత్రమే హాజరు కావడంపై ఎమ్మెల్యే నాగేశ్వరరావు ఆగ్రహం వ్యక్త చేశారు. ఇకనుంచి తప్పనిసరిగా గ్రీవెన్స్‌కు హాజరు కావాలన్నారు.శాఖల వారీగా, గత 3 నెలలుగా పెండింగ్‌లో ఉన్న అర్జీలను నాగేశ్వరరావు పరిశీలించి, అధికారులకు పలు సూచనలు చేశారు.కార్యాలయానికి వచ్చిన అర్జీదారులను ప్రత్యేకంగా పలకరిస్తూ వారి సమస్యలు తెలుసుకున్నారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో రీసర్వే కారణంగా రెవెన్యూ సమస్యలు ఎక్కువగా వచ్చాయన్నారు.ప్రభుత్వం వాటి పరిష్కారంపై దృష్టి పెట్టిందన్నారు. అధికారులు బాధ్యతగా పనిచేస్తూ, ప్రభుత్వ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు.గ్రీవెన్స్‌లో వచ్చిన అర్జీలను సకాలంలో పరిష్కరిం చేందుకు చర్యలు తీసుకుంటున్నానని ఎమ్మెల్యే తెలియజేశారు. ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, మండల టీడీపీ అధ్యక్షులు జనిగర్ల నాగరాజు,అధికారులు పాల్గొన్నారు.

## విద్యా ప్రమాణాల పరంగా మరో ఘనతను సాధించిన టీఆర్ఆర్ కళాశాల







**కందుకూరు శిఖర జనసాక్షి:** కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యా ప్రమాణాల పరంగా మరో ఘనతను సాధించింది.ఉన్నత విద్యా శాఖ ఆదేశాల మేరకు ఈ నెల 11,13 తేదీల్లో కళాశాలలో నిర్వహించిన అకడమిక్ ఆడిట్ విజయవంతంగా పూర్తి అయ్యింది.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవి కుమార్ సమక్షంలో జరిగిన ఈ సమగ్ర తనిఖీల్లో కళాశాల తన అత్యుత్తమ పనితీరును చాటుకుని ఏ-గ్రేడ్‌ను కైవసం చేసుకుంది.ఈ ఆడిట్ నిర్వహణ కోసం విచ్చేసిన అకడమిక్ అడ్వైజర్ల బృందంలో గుంటూరు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ మల్లికార్జున, రేపల్లె ఏ.బి.ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ నరసయ్య, ఒంగోలు ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నుండి డాక్టర్ కుసుమ కుమారి సభ్యులుగా వ్యవహరించారు.రెండు రోజుల పాటు సాగిన ఈ ప్రక్రియలో అడ్వైజర్ల బృందం కళాశాలలోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించింది. ప్రధానంగా కళాశాలలోని మౌలిక సదుపాయాలు,ప్రయోగశాలల పనితీరు,లైబ్రరీ వనరులు, విద్యార్థుల విద్యా ప్రగతికి సంబంధించిన రికార్డులను వారు తనిఖీ చేశారు. బోధనతో పాటు పర్యావరణ పరిరక్షణలో కళాశాల చూపుతున్న చొరవను అడ్వైజర్లు ప్రత్యేకంగా అభినందించారు.ప్రాంగణంలోని మియావాకి ఫారెస్ట్ ప్రాజెక్ట్,ఇతర గ్రీన్ ప్రాజెక్టులను సందర్శించిన బృందం, హరిత క్యాంపస్‌గా తీర్చిదిద్దడంలో యాజమాన్యం తీసుకుంటున్న శ్రద్ధను కొనియాడారు.అన్ని విభాగాల సమన్వయం,రికార్డుల నిర్వహణ, విద్యా ప్రణాళిక అమలు తీరును ప్రాతిపదికగా తీసుకుని కళాశాలకు అత్యు త్తమ మైన ఏ- గ్రేడ్‌ను ఖరారు చేశారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏడుకొండలు నరేంద్ర, ఐ.క్యూ.ఏ.సి.కోఆర్డినేటర్ డాక్టర్ పి.రాజ గోపాల్‌బాబు,అకడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎం.వి.శ్రీహరితో పాటు అన్ని విభాగాల అధిపతులు,బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు ఈ ఆడిట్ ప్రక్రియలో భాగస్వాములై విజయ వంతం చేశారు.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ రవి కుమార్ మాట్లాడుతూ అకడమిక్ ఆడిట్‌లో ఏ-గ్రేడ్ లభించడం కళాశాల సమిష్టి కృషికి దక్కిన గుర్తింపు అని, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు.

## కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో నారీశక్తి కార్యక్రమం




**కందుకూరు శిఖర జనసాక్షి:** కందుకూరు టీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో సోమవారం మహిళా సాధికారత విభాగం వారి ఆధ్వర్యంలో నారీ శక్తి కార్యక్రమం జరిగింది.ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.రవికుమార్ మాట్లాడుతూ చట్టసభల్లో 33 శాతం మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంటులో ప్రవేశపెట్టనున్న ఈరోజు చరిత్రలో నిలిచిపోయే రోజు అని తెలియజేశారు.ఈ బిల్లు ఆమోదించబడినట్లైతే చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరుగుతుందని ఇది శుభ పరిణామం అని పేర్కొన్నారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఒంగోలు దామ చర్ల సక్కుబాయమ్మ ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల కామర్స్ అధ్యాపకులుగా సేవలు అందిస్తున్న డాక్టర్ పి.కుసుమకుమారి మాట్లాడుతూ ఆర్థిక స్వావలంబన కలిగిన మహిళలు కూడా ఇంకా సమాజంలో చాలామంది నిర్ణయాధికారం లేకుండా ఉండడం అనేది విచారకరమైన విషయమని తెలియజేశారు.మహిళలు స్వయం నిర్ణయాధికారం కలిగిన శక్తి స్వరూపులుగా ఎదగాలని వారు తెలియజేశారు.కళాశాలలోని చరిత్ర అధ్యాపకులు డాక్టర్ డి.రామాంజనేయులు మాట్లాడుతూ మహిళా రిజర్వేషన్ బిల్లు పార్లమెంట్‌లో ఆమోదింపబడడంచాలా అవసరమైన విషయమని అంతేకాకుండా 33శాతం కాకుండా 50శాతం మహిళా రిజర్వేషన్లు అమలు జరిగినట్లయితే ఇంకా బాగుంటుందని వారు తెలియజేశారు.మహిళా సాధికారత విభాగం కన్వీనర్ డాక్టర్ కొమ్మనబోయిన సుజాత మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ,బీసీ రిజర్వేషన్లు ప్రాతిపదికగా చట్టసభల్లో మహిళల ప్రాతినిధ్యం పెరగాలని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు పద్మావతి,అనూష,రాఘవరావు,అలేఖ్య, శారద,టీ.హరీష్ విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.అనంతరం మహిళా సాధికారత విభాగం వారు నిర్వహించిన ఆర్ట్ ఎగ్జిబిషన్ తిలకించారు.

## పోషణ పక్వాడపై అవగాహన

**పొన్నలూరు శిఖర జనసాక్షి:** మండలంలోని లింగంగుంట,నాగిరెడ్డిపాలెం అంగన్‌వాడీ కేంద్రాలలో సోమవారం ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రిజ్వాన ఆధ్వర్యంలో పోషణ పక్వాడాపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.రిజ్వానా మాట్లాడుతూ జంక్ ఫుడ్ వలన చిన్నారుల ఎదుగుదలకు కుంటుపడుతుందని,చిరుతిళ్ళు తినడం వలన ఊబకాయం మధు మోహం జీర్ణ సమస్యలు తలెత్తుతాయని తెలిపారు.ఇంట్లో తయారు చేసే ఆహార పదార్థాలను,పాలు పండ్లు ఆకుకూరలు వంటివి తినిపించాలని సూచించారు.ఈకార్యక్రమంలో





అంగన్‌వాడీ టీచర్స్ ,పద్మ,సత్య,శైలజ,మానస, రాజ్యలక్ష్మి, రమాదేవి,లక్ష్మీప్రశాంతి,రంగలక్ష్మి,పిల్లల తల్లులు పాల్గొన్నారు.

Printed by HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Published by YARAMALA NAGABHUSHANAM, Dr.No.1-9-1,BADEVARIPALEM, VALETIVARI PALEM MANDAL, PRAKASAM, ANDHRAPRADESH - PIN. 523113. RNI : APTEL/26/A1736, E-mail :yaramala786@gmail.com.